క్లుప్తంగా

వికలాంగులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



టంగుటూరులో వీల్ చైర్ పంపిణీ చేస్తున్న ఇచార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: వికలాంగులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటుందని, వారి సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తుందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీకి చెందిన చప్పిడి తిరుమల దివ్యాంగురాలికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలుపగా ప్రభుత్వం నుండి మంజూరైన వీల్ చైర్ను మంగళవారం పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, బీసీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకష్ణ, కొమ్ము సురేంద్ర, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కొటిరెడి పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



ప్లేట్లు, గ్లాసులు పంపిణీచేస్తున్న దాతలు

పొమూరు: స్థానిక డీపీపాలెంలో పాటు మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంపీటీసీ యాటా రాఘవేంద్ర, శ్రీలేఖ దంపతులు రూ.28 వేల విలువైన ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.దేవకృపావరం, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్, యాటా ప్రసాదు పాల్గొన్నారు.

బోగస్ పట్టాలు రద్దు చేసి దళితులకు ఇవ్వాలి

పొమూరు: బోగస్ పట్టాలు రద్దుచేసి దళితులకు సాగుభూముల పట్టాలు ఇవ్వాలని వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం తహసీల్దార్ జ్వాలా నరసింహంకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ఇనిమెర్ల రెవెన్యూ పరిధిలోని నర్రమారెళ్లలో సుమారు 20 ఏళ్ల క్రితం దళితులు, పేదలు గ్రామ సమీపంలోని ప్రభుత్వభూమి 68.33 ఎకరాలు సాగుచేసుకుంటున్నారన్నారు. ఈదశలో అప్పటి టీడీపీ నాయకులు అధికారులను లోబరుచుకుని ఆన్‌లైన్‌లో అనర్హులు, గ్రామంలో లేనివారి పేరుతో భూములను ఆన్‌లైన్ చేయించుకుని పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందారన్నారు. దీనిపై ప్రశ్నిస్తే తమను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. అక్రమాలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదుచేయగా స్పందించిన గత తహసీల్దార్ గత ఏడాది మార్చి 17వ తేదీన ఆపట్టాలు నకిలీవిగా ధృవపరిచి ఎండార్స్ చేశారన్నారు. తక్షణం వివాదాస్పద భూములను ఆన్‌లైన్‌లో తప్పించి గ్రామంలో భూములు లేని దళితులకు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు వైస్ ఎంపీపీ ఏసురత్నం తెలిపారు. ఆయన వెంట నర్రమారెళ్ల కాలనీవాసులు ఉన్నారు.

వైఎస్సార్ బీమా పేదల వరం

మర్రిపూడిః రాష్ట్రంలో వైఎస్సార్ బీమా పథకం ప్రవేశపెట్టడం ఓ వరం లాంటిదని సర్పంచ్ కె.భాస్కర్ మంగళవారం అన్నారు. గంగపాలెం గ్రామానికి చెందిన బోన చినకాశిరెడ్డి (32)ఈ నెల 8 న అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక సర్పంచ్ కదిరి భాస్కర్, వెల్ఫేర్ అసిస్టెంట్ బోయేజులు మృతుని మట్టిఖర్చుల నిమిత్తం ఆయన భార్య బోన రాజ్యంకు రూ.10వేలు నగదును అందజేశారు.

జగనన్న శాశ్వత భూ హక్కు పథకంతో లబ్ధి

సింగరాయకొండ: జగనన్న శాశ్వత భూ హక్కు పథకం ద్వారా రైతులకు లబ్ధిచేకూరుతుందని భూ సమస్యలపై ఎటువంటి వివాదాలు తలెత్తే అవకాశం లేదని జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కట్టా శోభారాణి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం కారణంగా ప్రతి ఒక్కరికీ శాశ్వత భూ హక్కు పత్రాలు లభించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి ఎం. చైతన్యకృష్ణ మాట్లాడుతూ ఆస్పత్రిలో క్లినికల్ పరీక్షల సంఖ్య పెరిగిందని తెలిపారు. ఆర్‌అండ్‌బీ ఏఈ మాధవరావు మాట్లాడుతూ సింగరాయకొండ- కందుకూరు మధ్య నాలుగు లైన్ల రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ మాట్లాడుతూ 30 బోర్లను మండల గ్రాంటుతో మరమ్మతు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా మాట్లాడుతూ త్వరలో బోర్ మెటీరియల్ వస్తుందని తెలిపారు. మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వనజ కోరారు. మత్స్యశాఖాధికారి ఎస్‌వీఎస్ వర్షిణి, వైస్ ఎంపీపీ షేక్ షకీలా, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, పంచాయతీరాజ్ ఏఇ శ్రీహరి, సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, బల్లికూర బ్రహ్మయ్య, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డీ ఎం. అంజలీదేవి పాల్గొన్నారు.

ప్రజల గుండె నిండా జగనన్నే



టంగుటూరులో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్న వరికూటి అశోక్‌బాబు, చింతపల్లి హరిబాబు



వీరభద్రాపురంలో బుక్‌లెట్ అందజేస్తున్న నేతలు



సింగరాయకొండ: ప్రజాభిప్రాయ సేకరణ రశీదు ఇస్తున్న డాక్టర్ బత్తుల

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలతో ప్రజల గుండె నిండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం 13వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో లబ్ధి చేకూరిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా, బుర్రా మధుసూదన్ యాదవ్‌ను తిరిగి ఎమ్మెల్యేగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్లు, గృహసారథులు ఎస్‌కే మస్తాన్, వలి, మున్నా, సయ్యద్‌నాయబా ఉన్నారు. 10వ వార్డులో కౌన్సిలర్ దాసరి పద్మ, కన్వీనర్లు దాసరి మురళీ, సయ్యద్ నాయబ్ రసూల్, కె.పెద్దన్న ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. 1వ వార్డులో కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, కన్వీనర్లు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జానీ, ఈర్ల శ్రీను, పెద్ద రసూల్, పండ్ల ఖాదర్, శ్రీను, హరిలు సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంటికి వివరించారు. 2వ వార్డులో సచివాలయ టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లారు. 8వ వార్డులో కౌన్సిలర్ షఫీ జాస్మిన్, కన్వీనర్లు, గృహ సారథులు, 9వ వార్డులో కన్వీనర్ డాక్టర్ రసూల్, నాగూర్‌బీ, నాగూర్‌వలి, భారతీలు, 16వ వార్డులో కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, పులి శ్రీనివాసులరెడ్డి, 7వ వార్డులో కన్వీనర్లు దశరథరెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, 4వ వార్డులో కౌన్సిలర్ నక్కా రామకృష్ణా, కన్వీనర్లు ఎమ్మెస్ శ్రీనివాసులు, పాపసాని కృష్ణారెడ్డి, సుబ్బయ్య, నల్లబాల రత్తమ్మలు, 5వ వార్డులో కౌన్సిలర్ దేవరాజ్, కన్వీనర్ బొట్లు శ్రీను, 15వ వార్డులో వైస్ చైర్మన్ మాణిక్యరావు, కోఆప్షన్ అబ్రహం లింకన్, 20వ వార్డులో కౌన్సిలర్ పసుపులేటి దీప, కృష్ణా, అరుణోదర్, కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. జగనన్నే మా నమ్మకం.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, గృహసారథులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు వివరించారు. మంగళవారం పీసీపల్లిలో ఎంపీపీ అత్యాల జపన్య, కన్వీనర్ బొర్రా రెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, ఎంపీటీసీ కొండారెడ్డిలు, పెదఅలవలపాడులో చెరుకూరి సతీష్, వెంగళాయపల్లిలో సుదర్శనం, ఏరువ నరసింహం, చింతగుంపల్లిలో మేకల మాల్యాద్రి, పెదయిర్లపాడులో పోలు జయరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ అమలు గురించి వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను వివరించి మరోసారి వైఎస్సార్ సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గృహస్తుల అభీష్టం మేరకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను ఇంటికి అతికించారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మనమంతా అండగా ఉండాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని అరివేముల, సీఎస్‌పురం, కంభంపాడు, పి.నాగులవరం, చింతపూడి, వెంగనగుంట గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం జగనన్నే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వివరాలు సేకరించి వారి ఇష్టానుసారం వాళ్ల ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అటిలయ్య, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కుర్రా జయమ్మ, సర్పంచ్‌లు సన్నపురెడ్డి రాధ, రుక్మిణమ్మ, వసంతరాజు, మూరం మొరార్జి, షేక్ ఖాజా, టైగర్, తోట రమేష్, బి.దేవరాజు, సంగిసెట్టి వాసు, మల్లికార్జున రాజు, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలరెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూటాగుండ్ల, పెద్ద దాసళ్లపల్లి, ముప్పాళ్లపాడు గ్రామాల్లో పర్యటించారు. సంక్షేమ పథకాలు చదివి వినిపించి అన్ని పథకాలు మీకు వస్తున్నాయనా లేదా అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో జరిగిన అవినీతిని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరించారు. మండల గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి, గ్రామ సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసుదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణ, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, మాజీ వైఎస్ ఎంపీపీ మూరక వెంకటరెడ్డి, ఉప సర్పంచ్, సచివాలయ కన్వీనర్లు ఏరువ వెంకటరెడ్డి, చిట్యాల నాగార్జున్‌రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు డి.పిచ్చిరెడ్డి, గాయం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పొమూరు: సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికభరోసా ఇచ్చి ఇంటింటా సంక్షేమ కాంతులు నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరభద్రాపురంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్‌రెడ్డి, నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. అదేవిధంగా టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏవిధంగా ప్రభుత్వ పథకాలను కాజేశారో వివరించారు. సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, కోఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పిడికిటి సుబ్బరత్తమ్మ, జొన్నలగడ్డ గోవిందయ్య, మితికాల బాలక్రిష్ణ, ఖాజావలి, రాచగొర్ల శ్రీను, మన్నే చంద్రశేఖర్, ప్రహ్లాద, మహానందయ్య, సిద్ధయ్య పాల్గొన్నారు.

సాహసోపేత నిర్ణయం

సింగరాయకొండ: రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయం అని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. మూలగుంటపాడు గ్రామం ఐటీఐ కాలజీ సెంటర్, విద్యానగర్ ప్రాంతాల్లో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, ఉప సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ లావణ్య, మిరియం సుధాకర్, రాయి రమేష్, షేక్ అల్లాఉద్దీన్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘మా నమ్మకం నువ్వే జగన్’

పొన్నలూరు: మండలంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం బోగనంపాడు, రావులకొల్లు గ్రామాల్లో కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు పాల్గొన్నారు



కనిగిరిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో చైర్మన్ గఫార్, కౌన్సిలర్లు



పీసీపల్లిలో జగనన్న స్టిక్కర్‌ను ఇంటికి అంటిస్తున్న నేతలు



సీఎస్‌పురంలో పథకాలను వివరిస్తున్న నేతలు



కూటాగుండ్లలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నేతలు



బోగనంపాడులో స్టిక్కర్ అంటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బడుగుల ఆశాజ్యోతి పూలే



సింగరాయకొండ: ఎడ్లూరుపాడు ఎస్సీ కాలనీలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలో వరికూటి



టంగుటూరులో మహాత్మ జ్యోతిబా పూలేకు నివాళులర్పిస్తున్న డాక్టర్ మాదాసి వెంకయ్య



కనిగిరిలో నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, నేతలు

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో, బొమ్మల సెంటర్‌లో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పూలే గొప్ప సమాజిక విప్లవకారుడన్నారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, టంగుటూరి రామకృష్ణ, కొము సురెంద్ర, ఉప్పలపాటి నాగరాజు, సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, ఎంపీటీసీ ప్రభుదాసు, వాకా బాలకృష్ణారెడ్డి, నల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్థానిక బొమ్మల సెంటర్‌లో..

మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ బీసీ రీనజల్ ఇన్‌చార్జి బొట్ల రామారావు, ఎంపీటీసీ దేవరపల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: స్థానిక గ్రామ సచివాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి ఇండ్లా హరినారాయణ, డిజిటల్ అసిస్టెంట్ భాస్కర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రోసిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: సీపీఎం నాయకులు కేజీ మస్తాన్ ఘనంగా నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ గుమ్మళ్ళ వెంకటేశ్వర్లు, జగ్జీవన్‌రామ్ యూత్ పాల్గొన్నారు.

మహనీయుడు పూలే

ఎడ్లూరుపాడు ఎస్సీ కాలనీలో నిర్వహించిన జ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకలో వరికూటి పాల్గొన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి ఎం మాధురి, సర్పంచ్ రావి శ్రీనివాసరావు, చుండి శ్రీనివాసులు, చుండూరి సురేష్ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: బడుగుల ఆశాజ్యోతి పూలే అని పలువురు నాయకులు పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు పూలే అని కీర్తించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సీహెచ్ సాల్మన్‌లు మాట్లాడుతూ సామాజిక ఉద్యమనేత, సమ సమాజ స్వాప్నికుడు జ్యోతిరావు పూలే అన్నారు. వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ, టౌన్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, చెరుకూరి చిన కాశయ్య, సాల్మన్ రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెలిగండ్ల: పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక సచివాలయంలో సర్పంచ్ టి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీడీఓ టి.సుకుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

పొమూరు: మహాత్మా జ్యోతి బా పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలవద్ద పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, జె.గోవిందయ్య, బద్దిపూడి మార్కు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, శ్రీరాం శ్రీను, షేక్.నాయబ్‌రసూల్, పలువురు పాల్గొన్నారు. అదే విధంగా సీపీఐ, బీజేపీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.



పొన్నలూరులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



పొన్నలూరులో నివాళులర్పిస్తున్న సిబ్బంది

కనిగిరి రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా నాయకుడు రవీంద్రబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతి వెలిగించిన మహోన్నతుడు జ్యోతి రావు పూలే అని కీర్తించారు. నాయకులు జి.బాలిరెడ్డి, మీరావలి, సుబ్బారావు, నాసర్, కిరణ్, కోటయ్య, పవన్, పుల్లయ్య, రసూల్, మధు పాల్గొన్నారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాశం పిచ్చయ్య, బాలనారాయణలు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి నివాళులర్పించారు. బీటీఏ, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.



నివాళులర్పిస్తున్నబార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాశం పిచ్చయ్య, బాల నారాయణ



పొమూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వెలిగండ్లలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సుకుమార్

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి

టంగుటూరు: నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలోకి సంక్షేమ పథకాల డబ్బును అందిస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలని ప్రజలు అంటున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు బీసీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం వరికూటి నిర్వహించారు. వారి అనుమతితో ఇంటి తలుపుకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అటించారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకష్ణ, కొమ్ము సురేంద్ర, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కొటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందించడమే లక్ష్యం

జరుగుమల్లి(సింగరాయకొండ): పేద ప్రజలు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామ ఎస్సీ కాలనీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు.

కుక్కలు, కోతుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

కనిగిరి రూరల్: పట్టణంలో కుక్కల, కోతుల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పశుగణాభివృద్ధి శాఖ సహకారంతో కుక్కల నియంత్రణకు అవసరమగు ఆపరేషన్, వాక్సినేషన్‌ను త్వరలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. సుమారు 540 కుక్కలను గుర్తించి వాటిని కర్నూలు సమీపంలోని అడవిలో వదిలిపెట్టినట్లు చెప్పారు. కోతుల బెడద నివారణకు సింగరాయకొండ నుంచి కొండముచ్చును తెప్పించి కోతులను తరిమివేసే ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు.

పొగాకు ధర రూ. 190

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి రూ. 190 పలికింది. చింతలపాలెం, దావగూడూరు గ్రామాలకి చెందిన రైతులు 899 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 839 కొనుగోలు జరిగగా, 60 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 200 కాగా, కనిష్ట ధర రూ. 169 పలకగా, సరాసరి రూ. 190. 64 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 15 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు తెలిపారు.